RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :312 శుక్రవారం , మార్చి 20, 2026, పేజీలు -20 వెల :5/-

# రవీంద్రభారతిలో శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలు



- తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమం.
- ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రవీంద్రభారతిలో శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలను,తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ వేడుకలకు హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్



రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు. రవీంద్రభారతిలో ఉగాది వేడుకలలో భాగంగా శ్రీ పరాభవ నామ ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించిన ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరశీ. - మిగతా2లో

# వైభవంగా 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2025' కార్యక్రమం




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2025' పురస్కారాల ప్రదానోత్సవం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మార్చి 19, గురువారం సాయంత్రం హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై ప్రత్యేక శోభను తెచ్చారు. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి తన అర్ధాంగి సురేఖతో కలిసి హాజరుకాగా,కింగ్ నాగార్జున అమలతో విచ్చేశారు. యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, నూతన దంపతులు నాగచైతన్య–శోభిత ధూళిపాళ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి - మిగతా2లో

# నా పోరాటం ముగ్గురిపైనే



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి తెరలేపుతున్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తన రాజకీయ అజెండాను స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారాయి. తన పోరాటం ఎవరితోనో కాదని.. "డాడీ (కేసీఆర్), మోడీ (పీఎం నరేంద్ర మోడీ), చిన్నమోడీ (కేటీఆర్)" లపైనేనని ఆమె సంచలన ప్రకటన చేశారు.బీఆర్ఎస్ పార్టీతో తనకు ఉన్న అంతర్గత విభేదాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్నట్టు కవిత - మిగతా2లో

# 'శ్రీ పరాభవ నామ సంవత్సరం'పై కిషన్ రెడ్డి ఆసక్తికర విశ్లేషణ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఉగాది శోభతో కళకళలాడింది. 'శ్రీ పరాభవ నామ సంవత్సర' ఉగాది వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలుగు ప్రజలందరికీ నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పండితులు వినిపించిన పంచాంగ శ్రవణం అనంతరం కిషన్ రెడ్డి 2

# ఉగాది వేళ రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. మార్చి 22వ తేదీన 'రైతు భరోసా' పథకం కింద నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు ప్రకటించారు. నేడు హైదరాబాద్‌లో జరిగిన 'శ్రీ పరాభవ నామ ఉగాది' వేడుకల్లో పాల్గొన్న ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ కొత్త తెలుగు సంవత్సరాన్ని రైతుల సంక్షేమానికి అంకితం చేస్తున్నామని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును 'రాజు'గా నిలబెట్టడమే 2




# వందేమాతరం పాడాల్సిందే..

## ఎంఐఎంపై బండి సంజయ్ ఫైర్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అసెంబ్లీలో వందేమాతరం ఆలపించే సమయంలో ఎంఐఎం ఎమ్మెల్యేలు బయటకు వెళ్లడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ దేశంలో ఉండేవారు ఎవరైనా జాతీయ గీతాన్ని గౌరవించి, వందేమాతరం పాడాల్సిందేనని స్పష్టం చేశారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ అధికారంలోకి వస్తే వందేమాతరం గానాన్ని తప్పనిసరి చేస్తుందని, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంఐఎం నేతల తీరును ఆయన తీవ్రంగా ఖండించారు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన 'తొక్కుకుంట వచ్చిన' వ్యాఖ్యల వెనుక అంతర్గత రాజకీయాలు ఉన్నాయని - మిగతా2లో

# ఈసీ, బీజేపీలపై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ), బీజేపీ ప్రభుత్వంపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బెంగాల్‌లో అనధికార అత్యవసరస్థితిని కలిగించి అధికారుల బదలాయింపులు చేపడుతున్నారని మండిపడ్డారు. ఇది యాదృచ్ఛికంగా జరుగుతుందని కాదని, ముందస్తు ప్రణాళిక ప్రకారమే నిర్ణయించబడిందని ఆమె ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఉన్నతాస్థాయి అధికారులను సెలెక్ట్ చేసుకొని మరి మొత్తం 50 మంది అధికారులను బదిలీ చేశారని,ఇది ఆన్ డిక్లర్డ్ ఎమర్జెన్సీ అని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. - మిగతా2లో

# ఢిల్లీ కోర్టులో లాలూకు నిరాశ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ల్యాండ్ ఫర్ జాబ్స్ కేసు విచారణలో దాఖలు చేసిన పిటిషన్లను ఢిల్లీ కోర్టు తిరస్కరించింది. ఈ కేసు విచారణలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన భార్య రబ్రీ దేవి తమ వాదనల్ని వినిపించడానికి విశ్వసనీయత లేని (విచారణకు ఆధారపడని పత్రాలు) 1,600 పత్రాలు ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లను ఢిల్లీ కోర్టు గురువారం తిరస్కరించింది. ఈ పత్రాలను కోరడమంటే.. ఈ కేసును మరింత క్లిష్టతరం చేయడమేనని కోర్టు అభిప్రాయపడింది. అలాగే విచారణ ప్రారంభంలోనే మరింత చిక్కుముడిగా మార్చడానికే ఈ డాక్యుమెంట్లు - మిగతా2లో

# హర్మ్యూజ్ మీదుగా వెళ్లే నౌకలకు టోల్ ఛార్జ్..!



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హర్మ్యూజ్ జలసంధి మీదుగా వెళ్లే నౌకలకు టోల్ ఛార్జ్ వసూలు చేయాలని ఇరాన్ ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం నేపథ్యంలో హర్మ్యూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన విషయం తెలిసిందే. ప్రపంచ దేశాల్లోని 20 శాతం చమురు రవాణా ఈ జలసంధి మీదుగానే జరుగుతుంది. - మిగతా2లో

# రూ.52 లక్షల విలువైన గంజాయి పట్టివేత




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ పోలీసులు రూ. 52 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలురుపాడు మండల కేంద్రంలో పోలీసులు భారీ మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాకు చెందిన పలువురిని అరెస్టు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వాహనాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో సుమారు 105.54 కిలోల గంజాయిని కార్లలో గుర్తించారు. - మిగతా2లో

## వైభవంగా 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2025' కార్యక్రమం

-మొదటి పేజీ తరువాయి : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా పాల్గొని, చిరంజీవితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2025లో విడుదలైన చిత్రాలకు గాను పలు విభాగాల్లో అవార్డులు అందించారు. "తండేల్" చిత్రానికి గాను నాగచైతన్య ఉత్తమ నటుడిగా, "ది గర్ల్ ఫ్రెండ్" చిత్రానికి రష్మిక మందన్న ఉత్తమ నటిగా అవార్డులు అందుకున్నారు. "రాజు వెడ్స్ రాంబాయి" ఉత్తమ చిత్రంగా నిలవగా, అదే చిత్రానికి సాయిలు ఉత్తమ దర్శకుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం, కమల్ హాసన్‌కు పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు, అలనాటి నటి జయసుధకు ఏఎన్నార్ ఫిల్మ్ అవార్డు అందజేశారు. సుమ కనకాల, ప్రదీప్ మాచిరాజు వ్యాఖ్యానంతో సాగిన ఈ వేడుకలో నటి నిధి అగర్వాల్ డ్యాన్స్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్ డీసీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ అవార్డుల కార్యక్రమం సినీ పరిశ్రమలో నూతనోత్సాహాన్ని నింపింది.

## ఉగాది వేళ రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి

-మొదటి పేజీ తరువాయి :సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ కూడా అందిస్తున్నామని గుర్తుచేశారు. ఇప్పటికే రైతు భరోసా కింద రూ.18,000 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. రుణభారంతో ఉన్న రైతులకు పెద్ద ఊరటనిస్తూ రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని తెలిపారు. దేశంలోనే అత్యంత తక్కువ రుణభారం ఉన్న రైతులు తెలంగాణలోనే ఉన్నారని చెప్పడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్రంలోని 70 శాతం కుటుంబాలు వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌తో రైతులకు ఎదురైన భూ యాజమాన్య సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు దాని స్థానంలో 'భూ భారతి'ని తీసుకొచ్చామని రేవంత్ రెడ్డి వివరించారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పునరుద్ఘాటించారు. ఈ ఉగాది పర్వదినం సందర్భంగా, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం జిల్లాలో రూ.52 లక్షల విలువైన గంజాయి పట్టివేత

-మొదటి పేజీ తరువాయి : వాహనంలో గంజాయి తరలిస్తున్నరనే పక్కా సమాచారంతో జూలూరుపాడు పోలీసులు, సీసీఎస్ సిబ్బంది సంయుక్తంగా జరిపిన తనిఖీల్లో రెండు కార్లలో గంజాయి పట్టుబడింది. టీఎస్11 ఈఆర్ 6312, టీఎస్07 జేవై 3959 అనే నెంబర్లతో కూడిన రెండు కార్లను పోలీసులు ఆపారు. ఆ కార్లలో సోదాలు చేయగా దాచి ఉంచిన 52 గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. కార్లలో గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని విచారించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కలిమెల, డొంకరాయి ప్రాంతాల నుంచి గంజాయిని కొనుగోలు చేసినట్లు వారు పోలీసులకు తెలిపారు. ఈ గంజాయిని భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం మీదుగా హైదరాబాద్‌కు తరలించి విక్రయించాలని ప్రయత్నించినట్లు తెలిపారు. అరెస్టైన ముగ్గురిని నల్గొండ జిల్లాకు చెందిన శివాకర్ ప్రమోద్ కుమార్ (35), బైరెడ్డి భార్గవ్ (30), రంగారెడ్డి జిల్లా వనస్థలిపురంకు చెందిన అందేకర్ శ్రీనివాస్ (40)లుగా గుర్తించారు. వీరిని అరెస్టు చేసిన పోలీసులు రెండు కార్లు, నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అభి, లక్ష్మణ్, ఫరూక్ అనే ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు.

## ఈసీ, బీజేపీలపై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు

-మొదటి పేజీ తరువాయి : కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ), బీజేపీ ప్రభుత్వంపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బెంగాల్‌లో అనధికార అత్యవసరస్థితిని కలిగించి అధికారుల బదలాయింపులు చేపడుతున్నారని మండిపడ్డారు. ఇది యాదృచ్ఛికంగా జరుగుతుందని కాదని, ముందస్తు ప్రణాళిక ప్రకారమే నిర్ణయించబడిందని ఆమె ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఉన్నతాస్థాయి అధికారులను సెలెక్ట్ చేసుకొని మరి మొత్తం 50 మంది అధికారులను బదిలీ చేశారని, ఇది అన్ డిక్లర్డ్ ఎమర్జెన్సీ అని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. "ఉన్నతాధికారుల భారీస్థాయి బదిలీలు పరిపాలనా అవసరాన్ని కాకుండా రాజకీయ జోక్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఎన్నికల సంఘం బెంగాల్‌ను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకున్న తీరు అపూర్వమైనది మాత్రమే కాదు- ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఎన్నికల అధికారిక ప్రకటన వెలువడక ముందే, ముఖ్య కార్యదర్శి, హోం కార్యదర్శి, డీజీపీ, ఏడీజీలు, ఐజీలు, డీఐజీలు, జిల్లా మేజిస్ట్రేట్లు, పోలీసు సూపరింటెండెంట్లతో సహా 50 మందికి పైగా ఉన్నతాధికారులను ఏకపక్షంగా, అకస్మాత్తుగా తొలగించారు" అని పేర్కొన్నారు.

## రవీంద్రభారతిలో శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలు

-మొదటి పేజీ తరువాయి : తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపినారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందిస్తున్నాం అని తెలిపారు.దేశంలోనే రైతుల విషయంలో అతి తక్కువ రుణభారం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ప్రకటించడం మనకు గర్వకారణం అని అన్నారు. తెలంగాణలో 70 శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలే , అందుకే రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేశాం అని తెలిపారు.18 వేల కోట్లు రైతు భరోసా కోసం ఖర్చు చేశాం.ఈ నెల 22 న మరోసారి రైతుభరోసా నిధులను విడుదల చేయబోతున్నాం అని తెలిపినారు. రైతు సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పట్టుపడుతోంది అని, ధరణి భూతాన్ని తరిమేసి భూ భారతితో భూసమస్యలను పరిష్కరిస్తున్నాం అని తెలిపారు.దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రభుత్వం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుంది అని తెలిపినారు. ప్రకృతి వైపరీత్యాలు రాకుండా ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నా అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.

## నా పోరాటం ముగ్గురిపైనే

-మొదటి పేజీ తరువాయి : తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి తెరలేపుతున్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తన రాజకీయ అజెండాను స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారాయి. తన పోరాటం ఎవరితోనో కాదని.. "డాడీ (కేసీఆర్), మోడీ (పీఎం నరేంద్ర మోడీ), చిన్నమోడీ (కేటీఆర్)" లపైనేనని ఆమె సంచలన ప్రకటన చేశారు. బీఆర్ఎస్ పార్టీతో తనకు ఉన్న అంతర్గత విభేదాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్నట్టు కవిత మండిపడ్డారు. తన రాజకీయ ప్రయాణం స్వతంత్రంగా ఉంటుందని, ఎవరికీ అడ్వాంటేజ్‌గా మారబోనని ఆమె స్పష్టం చేశారు. "మంచి ముహూర్తం చూసుకుని పార్టీని ప్రారంభిస్తా.. అప్పుడే నా లక్ష్యాలను ప్రజల ముందు ఉంచుతాను" అని ఆమె అన్నారు. మరోవైపు, కొత్త పార్టీ రిజిస్ట్రేషన్‌లో జరుగుతున్న జాప్యంపై కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు నేడు సానుకూల తీర్పునిచ్చింది. 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో దాఖలైన దరఖాస్తుపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోర్టు ఆదేశించింది. దీంతో పార్టీ అధికారిక ప్రకటనకు ఉన్న సాంకేతిక అడ్డంకులు దాదాపు తొలగిపోయినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

## 'శ్రీ పరాభవ నామ సంవత్సరం'పై కిషన్ రెడ్డి ఆసక్తికర విశ్లేషణ

-మొదటి పేజీ తరువాయి : హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఉగాది శోభతో కళకళలాడింది. 'శ్రీ పరాభవ నామ సంవత్సర' ఉగాది వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలుగు ప్రజలందరికీ నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పండితులు వినిపించిన పంచాంగ శ్రవణం అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొత్త ఏడాది పేరు 'పరాభవ' అని ఉండటంపై కిషన్‌రెడ్డి ఒక విభిన్నమైన విశ్లేషణ ఇచ్చారు. "పరాభవం అనే పదం మన దేశానికి కానీ, ధర్మాన్ని నమ్మే మన ప్రజలకు కానీ వర్తించదు. ఈ పరాభవం కేవలం భారతదేశ ఎదుగుదలను ఓర్వలేని శత్రువులకు, దేశద్రోహులకు మాత్రమే ఎదురవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. పుణ్యభూమి అయిన భారతావనిలో ఈ ఏడాది శుభ ఫలితాలే రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. పండితులు వివరించిన పంచాంగం ప్రకారం... ఈ ఏడాది దేశ భవిష్యత్తు ఎంతో ఆశాజనకంగా ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండుతాయని, రైతులు సుఖసంతోషాలతో ఉంటారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలతో సతమతమవుతున్నా, ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ మాత్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని గుర్తు చేశారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మన జీవితానికి ప్రతీక అని, తీపి-వగరు-చేదు అన్నీ కలిస్తేనే జీవితమని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా, 140 కోట్ల మంది భారతీయులు ఐక్యంగా నిలబడితే ఏ సమస్యనైనా అధిగమించవచ్చని అన్నారు.

## ఢిల్లీ కోర్టులో లాలూకు నిరాశ

-మొదటి పేజీ తరువాయి : ఈ డాక్యుమెంట్లు రూపొందించబడ్డాయని ఢిల్లీ కోర్టు పేర్కొంది ఈ కేసులో ఇప్పటికే విచారణ ప్రారంభమైంది. అయితే ఈ పత్రాలను ఇప్పుడు అందించడం చేస్తే.. 'ముందు చేయాల్సిన పనిని తర్వాత చేయడమేనని కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగే అన్నారు. న్యాయ ప్రక్రియను కూడా పూర్తి గందరగోళంలోకి నెట్టేయడమేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒక ఆధారపడని పత్రం కోరుతూ లాలూ ప్రసాద్ వ్యక్తిగత కార్యదర్శి (పిఎస్) ఆర్.కె మహాజన్ దాఖలు చేసిన దరఖాస్తును, 23 ఆధారపడని పత్రాలు కోరుతూ మాజీ నియామక అధికారి, రైల్వే మాజీ జనరల్ మేనేజర్ మహీప్ కపూర్ దాఖలు చేసిన దరఖాస్తులను కూడా ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగే కొట్టేశారు. కాగా, ఆధారపడని పత్రాలు అంటే దర్యాప్తు సంస్థలచే స్వాధీనం చేసుకున్నప్పటికీ, ప్రాసిక్యూషన్ ఫిర్యాదులో ఆధారంగా పరిగణించబడని పత్రాలు అని అర్థం.

## వందేమాతరం పాడాల్సిందే.. ఎంఐఎంపై బండి సంజయ్ ఫైర్

-మొదటి పేజీ తరువాయి : కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ సీనియర్ నేత రహస్యంగా మరో పార్టీతో సమావేశమైనందునే సీఎం ఈ వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. అంతేకాకుండా, కేరళ ఎన్నికల ఖర్చుల కోసం తెలంగాణ నుంచి నిధులు తరలిస్తున్నారని, ఈ బాధ్యతను రాహుల్ గాంధీ స్వయంగా సీఎం రేవంత్ రెడ్డికి అప్పగించారని సంచలన ఆరోపణలు చేశారు. రైతు సంక్షేమం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని బండి సంజయ్ విమర్శించారు. ఎన్నికల హామీ ప్రకారం కౌలు రైతులకు, రైతు కూలీలకు ఆర్థిక సాయం ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. ఈ నెల 22న ఇస్తామన్న రైతు భరోసాతో పాటు పెండింగ్‌లో ఉన్న ఐదు విడతల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మూసీ నది ప్రక్షాళనపై మాట్లాడుతూ, గుజరాత్‌లోని సబర్మతి నది తరహాలో అభివృద్ధి చేయడాన్ని స్వాగతిస్తామని, అయితే పేదల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. బాధితులకు సరైన నష్టపరిహారం చెల్లించాకే పనులు చేపట్టాలని సూచించారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో స్పీకర్ తీసుకుంటున్న నిర్ణయాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, శాసనసభ, స్పీకర్ వ్యవస్థపై నమ్మకం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఐఎం ఓటు బ్యాంకు రాజకీయాలకు సీఎం, స్పీకర్ తలొగ్గుతున్నారని విమర్శించారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎంఐఎం అరాచకాలను ఎండగడతామని చెబుతూ, అసదుద్దీన్ ఓవైసీ నడిపే విద్యాసంస్థల్లో ఉగ్రవాద మూలాలు ఉన్నాయని తీవ్ర ఆరోపణలు చేశారు. అనంతరం హిందూ బంధువులందరికీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## హర్మూజ్ మీదుగా వెళ్లే నౌకలకు టోల్ ఛార్జ్..!

-మొదటి పేజీ తరువాయి : హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్లే నౌకలకు టోల్ ఛార్జ్ వసూలు చేయాలని ఇరాన్ ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం నేపథ్యంలో హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన విషయం తెలిసిందే. ప్రపంచ దేశాల్లోని 20 శాతం చమురు రవాణా ఈ జలసంధి మీదుగానే జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఇరాన్ టోల్ ఛార్జ్ వసూలు చేయాలనే ఆలోచన చేస్తోందని తెలుస్తోంది. హర్మూజ్ మీదుగా వెళ్లే నౌకలపై టోల్ విధించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఇరాన్ చట్టసభ సభ్యుడు ఒకరు స్థానిక మీడియాతో తెలిపారు. నౌకాయానం, ఇంధన రవాణా, ఆహార సరఫరా కోసం హర్మూజ్‌ను ఉపయోగించుకునే దేశాలు ఇక నుంచి ఇరాన్‌కు టోల్ ట్యాక్స్ కట్టేలా బిల్లును తీసుకురావాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. యుద్ధం ముగిసిన తర్వాత హర్మూజ్‌కు కొత్త విధివిధానాలు వస్తాయని ఇప్పటికే ఇరాన్ ప్రకటించింది. మాపై ఆంక్షలు విధించిన దేశాలపై అలాంటి విధంగానే మేము కూడా చర్యలు తీసుకునేలా నిర్ణయాలు ఉంటాయని తెలిపింది. అమెరికా, ఇజ్రాయెల్ నౌకలకు మాత్రమే హర్మూజ్‌ను మూసివేసినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి ఇటీవల ప్రకటించారు.

## హైదరాబాదులో ట్రాఫిక్ ఆంక్షలు

(తెలంగాణ పత్రిక): పవిత్ర రంజాన్ మాసంలో చివరి శుక్రవారం జరుపుకునే జమ్మాత్-ఉల్-విదా ప్రార్థనల సందర్భంగా హైదరాబాద్ పోలీసులు నగరంలో భారీ ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. శుక్రవారం (మార్చి 20) చారిత్రాత్మక మక్కా మసీదుతో పాటు సికింద్రాబాద్‌లోని జామా మసీదు పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నట్లు ప్రకటించారు. వివరాల ప్రకారం, చార్మినార్ చుట్టుపక్కల ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్ని రకాల వాహనాల రాకపోకలను నిలిపివేయనున్నారు. చార్మినార్ నుంచి మదీనా, ముర్గీ చౌక్, శాలిబండ వైపు వెళ్లే ప్రధాన రహదారులను పూర్తిగా మూసివేస్తున్నట్లు జాయింట్ పోలీస్ కమిషనర్ తెలిపారు. నయాపూల్ నుంచి చార్మినార్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను మదీనా జంక్షన్ వద్ద సిటీ కాలేజీ వైపు మళ్లిస్తారు. శాలిబండ, నాగులచింత వైపు నుంచి వచ్చే వాహనాలను హిమ్మత్‌పురా జంక్షన్ వద్ద హరిబౌలి వైపు పంపిస్తారు. చౌక్ మైదాన్ ఖాన్ నుంచి చార్మినార్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను కోట్లా అలీజా వైపు మళ్లిస్తారు. ఈ ఆంక్షల నేపథ్యంలో ఆర్టీసీ బస్సులను అఫ్జల్‌గంజ్ బస్టాప్ వద్దే నిలిపివేయనున్నారు. ప్రార్థనల కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం సౌత్ జోన్ పరిధిలో ఆరు చోట్ల ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం కల్పించారు.

# మాదిగ కులం పేరుతో దూషణ

## -టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడిపై చర్యలు కోరుతూ ఫిర్యాదు

(తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 19:



మాదిగ కులం పేరుతో దూషిస్తూ మానసిక క్షోభకు గురి చేశారని ఆరోపిస్తూ టీఎన్జీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అమరనేని రామారావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత ప్రభుత్వ ఉద్యోగి కేసుపాక నరేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ మరియు మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (వీజుఖీ) నాయకులతో కలిసి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాల ప్రకారం, ఇల్లెందు ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారిగా పనిచేస్తున్న నరేష్ కుమార్, అనారోగ్య కారణాలతో మెడికల్ లీవ్‌లో ఉన్నారు. అనంతరం విధుల్లో చేరేందుకు జిల్లా కార్యాలయానికి వెళ్లగా, అధికారులు గంటల తరబడి వేచి ఉంచి, అనంతరం కార్యాలయంలో అవమానకరంగా ప్రవర్తించారని తెలిపారు. ఈ సమయంలో అక్కడ ఉన్న టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అమరనేని రామారావు కులం పేరుతో దూషిస్తూ పరుష పదజాలంతో అవమానించారని, తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడినట్లు నరేష్ కుమార్ ఆరోపించారు. అదేవిధంగా ఉద్యోగం నుంచి తొలగిస్తానని బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. ఇంకా, సంబంధంలేని కేసులో తనను ఇరికించేందుకు ప్రయత్నించారని, ఒక మహిళ ఇచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకోకపోతే ఉద్యోగం చేయనివ్వనని ఒత్తిడి తెచ్చారని పేర్కొన్నారు. కార్యాలయంలో ఈ ఘటన జరుగుతున్నప్పటికీ అధికారులు మౌనంగా ఉండటం గమనార్హమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుల వివక్ష ఇప్పటికీ కొనసాగుతున్నదని, ప్రభుత్వ ఉద్యోగుల్లో కూడా ఇది కనిపించడం బాధాకరమని నరేష్ కుమార్ తెలిపారు. తనపై జరిగిన అవమానంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్పందిస్తూ, ఫిర్యాదుపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దేపంగి రమణయ్య, సీనియర్ నాయకులు రావులపల్లి ఈశ్వరయ్య, కనుకు శ్రీను, కేసుపాక వెంకట రమణ, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు చల్లా వెంకటనారాయణ, దేపంగి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ కొట్టండి.. ఒత్తిడిని జయించండి....

-ప్రముఖ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్)వ్యక్తిత్వ వికాస నిపుణులు బొజ్జ సురేశ్....

పరకాల సంగెం మార్చి 19 తెలంగాణ పత్రిక



పదవ తరగతి పరీక్షలకు రాసే విద్యార్థులకు ఉచిత కౌన్సిలింగ్ సేవలు 24 గంటలు అందుబాటులో 7801078784. పరీక్ష సమయసారిణి రాగానే విద్యార్థుల్లో అలజడి మొదలవుతుంది. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏటా విషాదకర ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ప్రణాళిక ప్రకారం సన్నద్ధమైతే ఒత్తిడి దరిచేరదని,మంచి మార్కులు వస్తాయని వ్యక్తిత్వ వికాస నిపు ణులు సూచిస్తున్నారు. పరీక్షలు బాగా రాయలేమని, అనుత్తీర్ణులవుతామని, కెరీర్ ఏమవుతుందోననే భయం వీడాలని చెబుతున్నారు. ఇలాంటి ఆలోచన లతో సతమతమవుతున్న విద్యార్థులకు ‘ఫోన్ ద్వారా కౌన్సెలింగ్ ఇచ్చేందుకు 7801078784 అందుబాటులోకి తెచ్చింది. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి .. వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.విద్యార్థులను సరైన మార్గంలో నడిపించేలా కౌన్సెలింగ్ ఇచ్చే ఫోన్ కౌన్సెలింగ్ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేయాలని నిపుణులు సూచిస్తు న్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు టోల్ ఫ్రీ. నంబరు ఏ విదంగా సాయపడుతుందో విద్యార్థులకు వివరించాలి. ఒత్తిడి,భయం తొలగించుకోవడానికి, మానసిక మానసిక ఆరోగ్య సమ స్యలు పరిష్కరించుకోవడానికి, ఒంటరితనం నుంచి బయటపడేందుకు, ఆత్మవిశ్వాసం పెంపొందించుకునేందుకు, సామాజిక మాధ్యమాలను దూరం పెట్టేందుకు విద్యావేత్తలు, మానసిక నిపుణులు సలహాలు,సూచనలు ఇస్తారు. విద్యార్థులు అడిగిన ఎలాంటి ప్రశ్నలకైనా వీరు ఓపికగా సమాధానాలు ఇస్తారు. చదువు ప్రణాళిక, సమయపాలన, ఒత్తిడి నియంత్రణ గురించి వివరిస్తారు. ఆందోళన, నిద్రలేమి తదితర సమస్యల్ని విద్యార్థుల మాటల్లో గుర్తించి సూచనలు చేస్తారు. పరీక్షల భయం పోగొట్టి మనోధైర్యం నింపుతారు. పరీక్షల ఒత్తిడి గురవుతున్న విద్యార్థులు యువత ఆత్మహత్యలు ఇతర సమస్యలకు ఒత్తిడి దూరం చేయాలని, మానసిక ధైర్యాన్ని పెంచేలా పైన తెలిపిన ఫోన్ నెంబర్ కు వాట్సాప్, ఎస్ఎంఎస్, టెలిగ్రామ్, మిస్డ్ కాల్, చేసిన తమ సమస్యలను పరిష్కరించుకోవాలి అని వారు సూచించారు.

# సిటిజన్స్ కాలనీ వేముకుంట బస్తీలో ఘనంగా రంజాన్ తోఫా పంపిణీ

-ముస్లిం సోదరులకు అండగా కాంగ్రెస్ యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,మార్చి 19, (తెలంగాణ పత్రిక)





పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని సిటిజన్స్ కాలనీ వేముకుంట బస్తీలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద మరియు అవసరమైన ముస్లిం కుటుంబాలకు బియ్యం, పప్పులు, నిత్యావసర సరుకులతో కూడిన రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. రంజాన్ మాసంలో ఉపవాసాలు పాటిస్తూ ప్రార్థనలు చేసే ముస్లిం సోదరులకు ఈ తోఫా కిట్లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కట్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం, సహనం, పరస్పర ప్రేమకు ప్రతీక అని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. పేద మరియు అవసరమైన కుటుంబాలకు తోడ్పాటు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రజల సేవలో ఎప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, హయాజ్ అహ్మద్ ఖాన్ , హరి, నర్సింగ్, చంద్రమౌళి, కార్యకర్తలు, యువ నాయకులు, ముస్లిం సోదరులు మరియు సిటిజన్స్ కాలనీ వేముకుంట బస్తీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన బానోత్ హరిప్రియ నాయక్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 19



తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరి సింగ్ నాయక్ ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు శ్రీ పరాభవ’ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యవసాయ రంగంగా పరిగణించే ఈ ఉగాది పండుగ రైతన్న జీవితంలో సుఖసంతోషాలతో జీవిస్తూ, పచ్చని పాడిపంటలతో ఇల్లందు నియోజకవర్గ రైతాంగం వర్ధిల్లాలని కోరారు.శ్రీ పరాభవ’ నామ సంవత్సర ఉగాది పండుగ సంవత్సరం ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరికీ ఇంట సుఖసంతోషాలు వెలివేరుస్తూ భోగభాగ్యాలతో వర్ధిల్లాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన.

బోధన్ మండల. ప్రెస్ రిపోర్ట్ మోహన్ .బోధన్ మార్చి 19.



పెగడపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉగాది శ్రీ పరభావ నామ సంవత్సరం సందర్భంగా పెగడపల్లి గ్రామంలోని ప్రధాన కూడలి లో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టావ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ నిర్వాహక కమిటీ అధ్యక్షులు లింగారెడ్డి, ఉపాధ్యక్షులు హైమద్, ప్రధాన కార్యదర్శి మేడి రవి, కోశాధికారి యోగేష్, సంయుక్త కార్యదర్శి భాను, గ్రామ పెద్దలు రాజారెడ్డి, లక్ష్మారెడ్డి, పోతారెడ్డి, సుదర్శన్, కృష్ణారెడ్డి, బాల్ రెడ్డి, శంకర్, సాయి రెడ్డి, రామయ్య, భూమారెడ్డి, వెంకట్ రెడ్డి, ఎండి షబ్బీర్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ ప్రత్యేక పూజలు.

బోధన్ మార్చి19 : బోధన్ మండల ప్రెస్ రిపోర్టర్ మోహన్





పట్టణం శక్కర్ నగర్ లోని శ్రీ రామాలయంలో బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు తూము పద్మావతి శరత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. గురువారం తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినం పురస్కరించు కొని మున్సిపల్ చైర్ పర్సన్ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో సీతా రామ లక్ష్మణులను దర్శించుకున్నారు. ఆలయ అర్చకుల వేద మంత్రోచ్చారణల నడుమ స్వామి అభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారశుభాకాంక్షలు తెలిపారు.

# చలివేంద్రమును ప్రారంభించిన పానుగంటి సత్యం అభిమానులు

తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 19)



ఉగాది పండుగను పురస్కరించుకుని, మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు దమ్మపేట మండల కేంద్రంలో గురువారం పానుగంటి సత్యం భవనము వద్ద చలివేంద్రం ను దమ్మపేట మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ కీ.శే. పానుగంటి సత్యం అభిమానులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పానుగంటి సుబ్బారావు, రామారావు, ఆదినారాయణ, మిడతా లక్ష్మీనారాయణ, శ్రీను, చవ్వా పోలయ్య, కొప్పుల నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, సతీష్, మిట్టపల్లి సురేష్, వనమాల శ్రీనివాసరావు, మేడిది రామకృష్ణ, సత్యనారాయణ, చిలుకబత్తుల లక్ష్మణరావు, కడార్ల శ్రీనివాసచారి, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రమును ప్రారంభించిన పానుగంటి సత్యం అభిమానులు

తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 19)



ఉగాది పండుగను పురస్కరించుకుని, మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు దమ్మపేట మండల కేంద్రంలో గురువారం పానుగంటి సత్యం భవనము వద్ద చలివేంద్రం ను దమ్మపేట మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ కీ.శే. పానుగంటి సత్యం అభిమానులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పానుగంటి సుబ్బారావు, రామారావు, ఆదినారాయణ, మిడతా లక్ష్మీనారాయణ, శ్రీను, చవ్వా పోలయ్య, కొప్పుల నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, సతీష్, మిట్టపల్లి సురేష్, వనమాల శ్రీనివాసరావు, మేడిది రామకృష్ణ, సత్యనారాయణ, చిలుకబత్తుల లక్ష్మణరావు, కడార్ల శ్రీనివాసచారి, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం అయిన సంఘటనపై మిస్సింగ్ కేసు నమోదు

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 19



ఆంధ్రప్రదేశ్ లోని మన్యం పార్వతిపురం జిల్లా, కురుపం గ్రామానికి చెందిన మండంగి మహేష్ , 35 సంవత్సరాలు, అనునతడు మరియు తన గ్రామానికి చెందిన జడగల శంకర్ అను ఇరువురు బ్రతుకుతెరువు నిమిత్తం గత జనవరి నెలలో వంగూరి నాగేశ్వరరావు అను మేస్త్రి వద్దకు పని నిమిత్తం బొమ్మెన గ్రామానికి వచ్చి అప్పటినుండి పనిచేసుకుంటూ ఉన్నారు. నా భర్త అప్పుడప్పుడు నాగేశ్వరరావు ఫోన్ నుండి మాతో మాట్లాడుతూ ఉండేవాడు. నా భర్తతో పాటువచ్చిన జడగల శంకర్ అనునతడు తేది 07 మ మా గ్రామంలో నాకు కనిపించగా నా భర్త గురించి నేను అడగగా అతను నాకు తెలిపినాడు కదా నీ భర్త అక్కడే పనిచేస్తున్నాడు, మా అమ్మగారికి ఆరోగ్యం బాగాలేకపోవడం వలన నేను నాలుగు రోజుల క్రితం అక్కడ నుండి ఇంటికి వచ్చినాను అని తెలుపగా నా భర్త గురించి నేను తేదీ: 08 న మేస్త్రి నాగేశ్వరరావుకు ఫోన్ చేసి నా భర్త మహేష్ గురించి అడగగా దానికి అతను నీ భర్త మహేష్ మూడో తేదీ రోజున నా దగ్గర నుండి మీ ఇంటికి వెళ్తున్నాను అని చెప్పి వెళ్లిపోయినాడు అని తెలిపగా, అప్పటినుండి నా భర్త ఇంటికి రాకపోవడం వల్ల, తన గురించి ఎంత వెతికినా తన జాడ తెలియలేదు. అని తన భార్య అయిన మండంగి సుమతి, కురుపం గ్రామం మరియు మండలం మన్యం పార్వతిపురం డిస్టిక్ ఆంధ్ర ప్రదేశ్ జిల్లా అనునామే ఈరోజు పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ తెలిపినారు.

# ఉగాది పండుగను ఆనందంగా జరుపుకున్న జిల్లా కలెక్టర్ -- జిల్లా ఎస్పీ

నిర్మల్ జిల్లా తెలంగాణ పత్రిక మార్చి 19



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ఇద్దరు కలిసి,ఒకరినొకరు ఉగాది పచ్చడి తినిపించుకుని ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు.ఈ సందర్భంగా ఇరువురు కూడా,జిల్లా ప్రజలకు శ్రీ పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తు అందరూ కూడా సుఖ శాంతులతో ఆరోగ్యంగా, శాంతి, సమృద్ధితో ఉండాలని ఆకాంక్షించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## గుంటూరులో పరాభవనామ ఉగాది ఆత్మీయ కవిసమ్మేళనము ఉగాది పురస్కారాలు కార్యక్రమం విజయవంతము మేనేజింగ్ డైరెక్టర్ డా.యు.వి రత్నశీ జాతీయ అధ్యక్షురాలు డా. ధనాశి ఉషారాణి



మార్చి 19 తెలంగాణ పత్రిక

తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మరియు ఉషోదయ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా. యు. వి రత్నం మరియు ప్రముఖ రచయిత్రి జాతీయ అధ్యక్షురాలు డా. ధనాశి ఉషారాణి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నది . గుంటూరులోని ఏ కె సింగింగ్ స్టూడియోలో అమరావతి రోడ్ నందు 19 తేదీ ఉగాది రోజున రెండు ఉభయ రాష్ట్రాల నుండి 100 మంది కవులు కళాకారులు కార్యక్రమంకు ఉగాది పర్వదినము రోజున ఉగాది పురస్కారం అందుకున్నారు డా. ధనాశి ఉషారాణి తెలియజేశారు. సాశీప్రదాయ నృత్య ప్రదర్శనలు పసందైన కొత్త పాత సినిమా పాటలతో పాటు ఉగాది కవి సమ్మేళనం నిర్వహణ జరిగిందని డా. యు. వి రత్నం తెలియజేశారు. ముఖ్య అతిథులుగా డా.కె ఎల్. రమేష్ అడ్వైజరు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ కె. వెంకశటేశ్వర్లు భూసేకరణ అధికారి విజయవాడ యునెస్కో క్లబ్ ఆఫ్ గుంటూరు రీజనల్ కోఆర్డినేటర్ పరమేశ్వర రామనాథం వీరయ్య సామాజిక వేత్త హాజరు అయ్యారు . యస్ యస్ సత్య ఉన్నవ నాగరాజు నజీర్ నాట్యవిశారద బాలు సరోజినీ హ్యూమన్ రైట్స్ నుంచి హాజరు అయ్యారు కవులు కళాకారులు సంగీత భాష ప్రియులు విచ్చేసి ఉగాది పురస్కారం శాలువ సర్టిఫికెట్ ఆత్మీయ సత్కారం పొందారని కార్యక్రమం చక్కగా విజయవంతము అయినట్టుగా కార్యక్రమ నిర్వాహకులు డా. యు వి .రత్నశీ మేనేజింగ్ డైరెక్టర్ మరియు డా. ధనాశి ఉషారాణి తెలియజేశారు.

## రేగులపల్లి గ్రామ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు



మార్చి 19 తెలంగాణ పత్రిక

పంచాంగ శ్రవణం లో పాల్గొన్న దేవిశెట్టి శ్రీనివాసరావు , సర్పంచ్ శ్రీ జంగిలి లక్ష్మీ తిరుపతి యాదవ్ , ఉప సర్పంచ్ గాని త్రిశూల్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది ఈ సంవత్సరం కోటి వెలుగులతో మన ముందుకు వచ్చింది పాత జ్ఞాపకాలను వదిలేసి కొత్త ఆశలు కొత్త ఆకాంక్షలతో అడుగు వేయాల్సిన తరుణం ఇదే తీపి పులుపు వగరు ఉప్పు కారం చేదు కలిసిన చెడ్డ రుచుల సమ్మేళమే నూతన సంవత్సరంలో జీవితం కలిగే వివిధ అనుభవాలు ఆనందాలు ఆరోగ్యానికి సంకేతం కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని ఇది సూచిస్తాయి అయితే మారిన అలవాట్లు ఆరోగ్యం పై ప్రభావం చూపుతున్నాయి ఆరు రుచులను ఆరోగ్యానికి సంబంధం ఉంది కొత్త సంవత్సరం సందర్భంగా ఆరోగ్యంపై దృష్టి సారిస్తే జీవితం ఆనందం ఉంటుంది. షడ్రుచుల మేలవింపు ఉగాది పచ్చడి తెలుగు సంవత్సరం అనగానే మనకు గుర్తొచ్చేది ఉగాది పచ్చడి కలగలిపిన ఈ పచ్చడిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి అంతేకాదు సమయంలోనే వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల అనారోగ్యాలు చుట్టుముడతాయి అందుకే ఆహార విధానంలో కొన్ని అలవాట్లు చేసుకోవడం అవసరం ఎందుకంటే ఒకే రకమైన ఆహారంలో మనకు కావాల్సిన అన్ని పోషకాలు ఉండవు కాబట్టి అందుకే మనం రోజు తినే ఆహారం కూడా ఆరోగ్యాన్ని కాపాడే విధంగా తీసుకోవాలి, తీపి, చేదు, పులుపు ,వగరు ,కారం ,ఉప్పు ,ఇలా మేలవించి తయారుచేసి ఈ పచ్చడి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది కఫ దోషాలు వాతశీ,డిహైడ్రేషన్ నుండి చాలా ఆక్సిడెంట్లు యాంటీవైరలక్షణాలు శరీరంలోని మలినాలు బయటకు పంపి చర్మాన్ని డిటాక్స్ చేస్తాయి చెడు కొవ్వులను నియంత్రించి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి తీపి కోసం వాడే బెల్లం లో ఐరన్ ఉంటుంది అది రక్తహీనతలు అరికడుతుంది అలాగే జీర్ణ క్రియ మెరుగుపరుస్తుంది కొంతమంది బెల్లానికి బదులు తేనే కూడా ఉపయోగిస్తారు ఈ రక్తంలో చక్కర స్థాయిలో నియంత్రిస్తాయి ఏ విధంగా తీసుకున్న మితిమించకుండా చూసుకోవాలి చింతపండు మామిడి వగరుతో ఉండే టార్టాటిక్ యాసిడ్ మెగ్నీషియం విటమిన్ ఎ6 ,ఎ యాంటీ ఇంఫ్లమెటరీ గుణాలు మెండుగా ఉంటాయి కడుపులో గ్యాస్ మలబద్ధకాన్ని తగ్గిస్తాయి కారం కోసం కొందరు మిరియాల పొడి వాడతారు వీటిలోని పై సెలీనియం వంటివి దీప్తి కాలిక వ్యాధుల్ని దగ్గరికి రానివ్వ ఉప్పు శరీరంలో ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేస్తూ మనకు కావలసిన ఖనిజ లవణాలను మనకు అందిస్తుంది ఎన్నో ఔషధ గుణాలున్న అతిగా తింటే ఆరోగ్యానికి చేటే ముఖ్యంగా చిన్నపిల్లలకు రెండు మూడు స్పూన్లు మాత్రమే పెట్టాలి వీటితో పాటు పచ్చడికి వాడే అన్ని పదార్థాలు శు భ్రంగా ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి.

# షడ్రుచుల మేలవింపుతో రాశి ఫల ఫలితాలు





**-ప్రముఖ హస్త సాముద్రిక జ్యోతిష్య పండితులు దాస్యం. రంగనాథస్వామి.......**

నర్సంపేట మార్చి 19 తెలంగాణ పత్రిక

గుంటూరుపల్లె గ్రామం, నర్సంపేట మండలం శ్రీ రామాలయంలో నూతన తెలుగు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినమున తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి సంయుక్త ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం ఆలయ అర్చకులు మరియు ధర్మాచార్య హస్త సాముద్రిక జ్యోతిష్య పండితులు దాస్యం. రంగనాధ స్వామి రక్షా కంకణాలు భక్తులకు అందజేస్తూ రాశి పలాలు వివరించారు, తోలుత స్వామివార్లకు పూజాధికాలనంతరం భక్తులనుదేశిశీచి మాట్లాడుతు ఉగాది అనే పథము ప్రకృతి సహజ సిద్ధంగా బ్రాహ్మచే సృష్టించబడిన “యుగ ఆది” ఉగాది ’పరాభవ’ అనే పదాన్ని విడదీసి చూస్తే..

పరా: అంటే అత్యున్నతమైన, గొప్పదైన లేదా అతీతమైన అని అర్థం

భవ: అంటే పుట్టుక, లేదా స్థితి అని అర్థం” అంటే, మనలోని అజ్ఞానాన్ని, అహంకారాన్ని, బలహీనతలను ఓడించి (‘పరాభవం’) , ఒక ఉన్నతమైన స్థితిలో కొత్తగా జన్మించడమే ఈ ఏడాది యొక్క అసలు సందేశం అని షడ్రుచుల ఉగాది పచ్చడి రుచులను మేలవింపు చెసుకొని రాశి ఫలాల్లో తీపి, వగరు, చేదు కారం రాశులను జాతకంలో అన్వయిస్తు ప్రధమములో తీపి గురించి తీపి కబురు వినే విధంగా మకర రాశి వృషభ రాశి వారికీ విశేషముగా మంచి ఫలితాలు ఉన్నాయి ఈ రాశి వారికి మూడు గ్రహాలు శని గురు రాహు పెద్ద గ్రహాలు దీర్ఘ శుభ వీక్షణలో సశీచారం వళ్ళ అద్భుతమైన పలితాలు ఇస్తున్నారు వీరు చేసే పనులు నేరవేరుతాయి విజయం ఉంటుంది తీపిగా ఎక్కువ నూటికీ నూరు శాతం గోచారంలో శుభ ఫలితాలు అనుభవిస్తారు, రెండోది పులుపు అంటే మన జీవితంలో ఎదురయ్యే సవాళ్లు తుల, ధనుస్సు రాశులు తులా శని శుభంగా ధనుస్సు కి రాహు శు భంగా ఉన్నారు జీవితంలో సవాళ్లు అధిగమించి ఎదర్కోవడం మిశ్రమ ఫలితాలు ఇవ్వడం శని, రాహు శుభపలాలు ఇస్తూ గురువు అతిచారం అవ్వడం వళ్ళ మిశ్రమ ఫలితం కొంత భయం ఆందోళన సవాళ్లు మొత్తానికి అధిగామిస్తారు, మూడవధి ఉప్పు తగినంతగా ఉండాలి ఆ రుచిని ప్రతిభంబిస్తూ మిశ్రమంతో ఈ మేష వృశ్చిక రాషులు ద్వితీయ, థ్రితీయ చతుర్ధ పంచమములో గురువు సంచరిస్తూ యోగదాయకం అని చెప్పవచ్చు వృశిక రాశివారికి భాగ్యములో గురువు వళ్ళ ఆదాయం గృహయోగం సౌక్యం స్వకులాచారం ఎక్కడైతే గత ఏడు తలదించుకున్నారో ఈ సారి తలెత్తుకొనే గాంబీర్యం ఉన్నది, రాహు స్వల్పంగా శుభాన్ని ఇస్తూ సర్పదోషం లేకుండా చూస్తున్నాడు తగినంతగా ఉప్పు వేసుకుంటే రుచిగా ఏలా ఉంటుందో తగినంతే మధ్యస్థ శుభములు ఉన్నాయి, స్వ శక్తిని నమ్ముకోవాలి, జీవితానికి ఎదురయ్యే పోటీ ధైర్యానికి ప్రతీక నాలుగవధి కారం జీవితాన్ని నిలబెట్టేదే కారం అవే సమసప్తక శత్రు రాషులు కన్య, మీన, గురుబలం పేరగండం, తగ్గడంవల్ల శని సప్తమ, జన్మములో ఉన్నందున సవాళ్ళను ఎదర్కోవడం, వీరిని దైవబలం కాపాడుతుంది, మీనారాశి శని జన్మలో తెజో హాని మతి స్థిమితం లేకుండా, పరపీడ, భయము, బంధు వైరం ఈ రెండు రాషులకు తప్పవు, ఎల్నాటి శని అనుభవిస్తున్నపుడు గురు పంచమములో శుభడై ఎడారిలో నడుస్తూ దాహం వేస్తే నీరు దొరికితే ఆనందం ఏలా ఉంటదో అర్ధలాభము, సదాచారం, కుల గౌరవం,విధేశి వారికి అనుకూలం అవివాహితులకు వివాహం, యేషో సర్వత్ర వృద్ధి విజయం, తలపెట్టిన కార్యవిజయం ఉన్నది, జీవితంలో చాలా సంఘటనలు ఐదవ రుచి వగరు తో పోల్చుకుంటారు అధి అధిగమిశీచాలి అంటే నిజానికి రుచికి దగ్గరగా నిధానంతో ఉండే ఈ సింహం కుంభ సమసప్తక రాశులె ప్రతి విషయం క్షుణ్ణంగా ఆలోచన చెయ్యాలి సింహనికి అష్టమ స్థితి శని రాహు గురు బలం తక్కువ సంవత్సరము పొడుగునా నిదాన ఫలితాలు లేకున్నా చివర్లో రాహుబలం తో కొంత ఆసంతం మూడు భాగాలు లో ఒక్క భాగం ఫలితం చివర్లో మంచి అనుభవిస్తారు. సంవత్సరము వరకు నీరీక్షించవలసి వస్తుంది డెబ్బది శాతం జాగ్రత్తగా ఉండి చివరి మళ్ళీ ఫిబ్రవరి నుండి మళ్ళీ ఉగాది వచ్చే వరకు శుభం, కానీ ఈ మధ్య ఆచి తూచి పనులు నిర్వహించుకోవాలి ముఖ్యమైనవి వాయిదా వేసుకోవచ్చు ఎవరిని నమ్మకుండా మీకు నచ్చిన గురువు దారి ఎంచుకొని ముప్పధి శాతం మిగిలిన శుభ ఫలితాన్ని అందుకుంటారు, మిగిలిన ఆరవధి చేదు వీటికి అస్సులు రుచించదు తినగ తినగ చేదు తియ్యగా అవుతుందని ఎప్పటికి కష్టాలే అనే కొన్ని నాణుడి మాటలు మనకి అపుడపుడు వినపడతాయి మిధున కర్కాటక రాశి వారు దీర్ఘ సంచార గ్రహల బాలాబాలాలు చాలా తక్కువ బలంతో ఉన్నాయి అన్నింటా ప్రతికులం గురువు జన్మము లో కొంత యిబ్బందికరము చేసే పనుల్లో ఉద్యోగంలో నాకు ఇష్టం లేదు వేరే ఉద్యోగం మారుతాను అనే అభిప్రాయానికి వస్తారు, చేతిలో ఉన్న ఉద్యోగం మానేసి కాలిగా ఉండే పరిస్థితి ఆలోచనలు వస్తాయి,ఇలా గురువు ఉద్యోగ భంగం కలిగే అవకాశాలు ఉన్నాయి ఈ రెండు రాషులకి కంఠక శని సంచారం వళ్ళ ప్రతీకూల ఫలితాలు అనుభవించివలసి ఉంటుంది సరైన దారి ఎంచుకునే ప్రయత్నం స్వయ లోపం అనుభవం లోకి రావడం గొచరిస్తుంది మూడు రకాల మనస్తత్వం తో మనముందు ఒకలాగా వేరే వాళ్ళ వద్ద ఒకలాగా పరిస్థితి బాగున్నపుడు ఒకలాగా ప్రవర్తన చేస్తూ అనుభవం వచ్చాక ఇతరుల మంచి చూసి దారికి వస్తారు, మొత్తానికి ఒక అనుభవం లోకి వచ్చి ప్రచాతాప పడుతారు కాబట్టి చేదు గా గ్రహాచారం ఉన్న అధి చివరకు మళ్ళీ వచ్చే ఉగాది వరకు శుభ ఫలితాలు ఇస్తారని చెపొచ్చు, ముక్యంగా ద్వాదశ రాశుల గ్రహచారం బాగున్నా లేకున్నా గోచారం అంటే దశ అంతర్ దశ బాగుంటే ఇంకా మంచి ఫలితాలు ఉంటాయి, అంతర్ దశ బాగుగా లేకపోతే పనులు వాయిదా వేసుకొని పరిహార పూజలు చేసుకోవాలని ఎలాంటి సందేహాలకై దాస్యం. రంగనాధ స్వామి హస్త సాముద్రిక జ్యోతష్య పండితులు మొబైల్ 9603489993 సంప్రదించగలరు....

## తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎర్రజెండాను నమ్మిన

# కామ్రేడ్ గజ్జల వెంకటయ్య ఆశయాలను కొనసాగిస్తాం

**-సీపీఐ ఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను**

ప్రతిజ్ఞ ఖమ్మం జిల్లా మార్చి 19



తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు ఎర్రజెండాను నమ్ముకుని మండలంలో పార్టీ విస్తరణ కోసం ఎనలేని కృషిచేసిన కామ్రేడ్ గజ్జల వెంకటయ్య ఆశయాలు కొనసాగిస్తామని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో కీర్తిశేషులు అమరజీవి కామ్రేడ్ గజ్జల వెంకటయ్య 30 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలో దొరల భూస్వాముల పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా గ్రామాల్లో ప్రజానీకాన్ని చైతన్యపరిచి ఐక్యం చేసి పార్టీ విస్తరణ కోసం ఎనలేని కృషి చేసిన మహానీయుడు కామ్రేడ్ గజ్జల వెంకటయ్య అని ఆయన తెలిపారు ఈ సందర్భంగా పిండిప్రోలు గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త మాట్లాడుతూ కామ్రేడ్ వెంకటయ్య పిండిప్రోలు గ్రామంలోనే కాక మండలంలోని 76 గ్రామాల్లో పార్టీ విస్తరణ కోసం ఎనలేని కృషి చేశారని ఫలితంగానే ఈరోజు నేను పిండిప్రోలు గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుపొందానంటే ఆయన కృషినని ఆమె తెలిపారు భవిష్యత్ తరాల కోసం ఆయన చేసిన కృషిని ప్రజలకు తెలుపుతూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ఆమె తెలిపారు ఆయన త్యాగ ఫలితంగానే నేడు మండలంలో పార్టీ విస్తరణ జరిగిందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమం లో కామ్రేడ్ గజ్జల వెంకటయ్య మనవడు గుడివాడ నవీన్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను గజ్జల వెంకటయ్య శిష్యుడు సీనియర్ జర్నలిస్ట్ పప్పుల శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి మండల కమిటీ సభ్యులు పప్పుల ప్రసాద్ తుళ్లూరు నాగేశ్వరరావు చామకూరి వీరయ్య కామల్ల వీరభద్రం దొండేటి నిర్మలరావు మల్లెబోయిన యాదగిరి రామిండ్ల సుందరయ్య గోపోజి నాగరాజు గుర్రం అప్పయ్య తదితరులు పాల్గొన్నారు,